TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-168 | పేజీలు:-4 | ఆదివారం 31-05-2026

SIMULTANEOUSLY PRINTED AT ADILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## మోటార్లకు మీటర్లు బీఆర్ఎస్ కు

# సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

- వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయబోమని సవాల్
- మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న
- హరీశ్ రావు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని రేవంత్ విమర్శ
- రైతులకు నాణ్యమైన విద్యుత్ కోసమే 'రైతు డిస్కం' అని స్పష్టత




వడ్లు కొనకపోతే బీజేపీ నేతల ఇళ్ల ముందు నిరసనలని హెచ్చరిక తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకే 'రైతు డిస్కం' ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్

## నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు



- ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్
- గ్రామాల్లో జనాలు కాంగ్రెస్ ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య
- కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ

తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ - మిగతా 2 లో

## రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు



- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న కిషన్ రెడ్డి
- రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ

మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల - మిగతా 2 లో

## రాజస్థాన్‌లో భారీ ఇసుక తుపాను పట్టపగలే చీకట్లు!

- రాజస్థాన్‌లోని పలు జిల్లాలను ముంచెత్తిన ఇసుక తుఫాను
- చురు, బికనీర్, శ్రీ గంగానగర్‌పై తీవ్ర ప్రభావం
- అరగంట పాటు దట్టమైన ధూళితో అంధకారంగా మారిన వాతావరణం
- పశ్చిమ అలజడుల కారణంగానే ఈ తుఫానులు అని వెల్లడి
- ప్రస్తుతానికి ప్రాణనష్టంపై ఎలాంటి సమాచారం లేదు



రాజస్థాన్‌లోని పలు జిల్లాలను శనివారం శక్తిమంతమైన ఇసుక తుపాను ముంచెత్తింది. దట్టమైన ధూళి మేఘాలు ఆకాశాన్ని కమ్మేయడంతో వాతావరణం ఒక్కసారిగా అంధకారంగా మారింది. ఇసుక తుపాను అనంతరం భారీ వర్షం కురిసింది. ఈ తుపాను ప్రభావం చురు జిల్లాపై అధికంగా - మిగతా 2 లో

## ట్రంప్‌కు మెడికల్ టెస్టులు రిపోర్టులో ఏం వచ్చిందంటే..!

- ట్రంప్ పూర్తి ఫిట్‌గా ఉన్నారని వైద్య నివేదిక
- శారీరకంగా, మానసికంగా ఆయన పనితీరు అద్భుతంగా ఉందని వెల్లడి
- గత ఏడాదితో పోలిస్తే 6 కిలోల బరువు పెరిగినట్టు గుర్తింపు
- మేధో సామర్థ్య పరీక్షల్లో ట్రంప్‌కు 30కి 30 మార్కులు
- మధ్యంతర ఎన్నికల ముందు ట్రంప్ ఆరోగ్య నివేదికకు ప్రాధాన్యం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై శ్వేతసౌధం కీలకమైన నివేదికను విడుదల చేసింది. ట్రంప్ 'అద్భుతమైన ఆరోగ్యంతో' ఉన్నారని, కమాండర్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించడానికి 'పూర్తిగా ఫిట్'గా ఉన్నారని ఆ నివేదిక స్పష్టం చేసింది. మంగళవారం వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ - మిగతా 2 లో

## మేనల్లుడిపై దాడి

బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం





- టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై సోనార్‌పూర్‌లో దాడి
- దాడికి బీజేపీ ప్రభుత్వమే కారణమన్న మమత బెనర్జీ
- పాలకులు హంతకులుగా మారారని తీవ్ర వ్యాఖ్య
- ఈ దాడిని ఖండించిన కాంగ్రెస్, ఎస్పీ అధినేతలు
- పోలీస్ భద్రత లేకపోవడంపై విపక్షాల విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 - మిగతా 2 లో

# ఇరాన్ యుద్ధం తెరపైకి యూఏఈ రహస్య దాడులు?

- ఇరాన్‌పై యూఏఈ దాడులు చేసినట్లు నివేదికల వెల్లడి
- ఇంధన కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరిగినట్లు సమాచారం
- ఎమిరేట్స్‌పై 2,800 క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడినట్లు టాక్
- ఉమ్మడి సైనిక చర్యను సౌదీ అరేబియా వ్యతిరేకించినట్లు సమాచారం
- నెతన్యాహు రహస్య యూఏఈ పర్యటనలు చేసినట్లు నివేదికల సారాంశం




ఇరాన్‌పై ఇప్పటి వరకు అమెరికా, ఇజ్రాయెల్ మాత్రమే దాడులు చేశాయని యావత్ ప్రపంచం భావిస్తూ వచ్చింది. కానీ, పశ్చిమాసియా దేశమైన యూఏఈ కూడా ఇరాన్‌పై దాడులకు తెగబడినట్లు తెలుస్తోంది.

## దేశరక్షణ కోసం 'ధర్మ హింస' అవసరమే

- కేవలం అహింసతోనే సమస్యలు పరిష్కారం కావన్న ఆదిత్యనాథ్
- దేశాన్ని, ధర్మాన్ని కాపాడేందుకు ధర్మ హింస కూడా అవసరమేనని వ్యాఖ్య
- సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దేశ భద్రత, అహింస, ధర్మరక్షణపై కీలక వ్యాఖ్యలు - మిగతా 2 లో

## పోలవరం అడవుల్లో పులి సంచారం



- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు
- పులి దాడిలో 9 దూడలు మృతి చెందడంపై అధికారుల అప్రమత్తం
- పులిని బంధించాలని అటవీ శాఖకు డిప్యూటీ సీఎం ఆదేశం
- అధునాతన టెక్నాలజీతో 24 గంటల పర్యవేక్షణకు ఏర్పాట్లు
- నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలని సూచన

పోలవరం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి - మిగతా 2 లో

## అమరావతిలో 114 సంస్థలకు భూముల కేటాయింపు



- 114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించామన్న మంత్రి నారాయణ
- వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయని వెల్లడి
- తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భూ కేటాయింపులు, నిర్మాణ పనుల పురోగతిపై మున్సిపల్ పరిపాలన - మిగతా 2 లో

# తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి వ్యాఖ్యలను ఖండించిన చంద్రబాబు

- బక్కని నర్సింహులు వ్యాఖ్యలను తప్పుపట్టిన సీఎం చంద్రబాబు
- చారిత్రక ప్రాంతాలపై మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరమని హితవు
- 'గొడ్డలి పార్టీ' అనే పేరుతో వైసీపీలో ఫ్రస్ట్రేషన్ పెరిగిందన్న సీఎం
- వివేకా హత్య కేసులో సునీత పోరాటానికి సంపూర్ణ మద్దతు
- నియోజకవర్గాలను 50 శాతం పెంచితే రాష్ట్రానికి నష్టం ఉండదని సూచన




తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు తప్పుపట్టారు. చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు

# తెలంగాణ టీడీపీ అధ్యక్షుడి వ్యాఖ్యలను ఖండించిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి - నేతలు సంయమనం పాటించాలని, ఎవరి మనోభావాలను దెబ్బతీయకూడదని ఆయన హితవు పలికారు. "తెలంగాణ అనే పదం నిఘంటువులోనే లేదు" అంటూ బక్కని ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో చంద్రబాబు ఈ స్పష్టత ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై అని గుర్తుచేశారు. తెలుగు జాతి ఒక్కటేనని, తెలంగాణలో పార్టీకి బలమైన క్యాడర్ ఉందని స్పష్టం చేశారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్ చాట్ లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. వైసీపీపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. 'గొడ్డలి పార్టీ' అనే పేరు ప్రజల్లోకి బలంగా వెళుతుండటంతో వారిలో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోందని వ్యాఖ్యానించారు. వైఎస్ కుటుంబ అరాచకాలు తమకు కూడా పూర్తిగా తెలియవని, ఇలాంటి వారు ప్రజాస్వామ్యానికి పనికిరారని అన్నారు.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆయన కుమార్తె సునీత చేస్తున్న పోరాటానికి చంద్రబాబు మద్దతు తెలిపారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉందని, ఆమె పోరాటం వల్లే ఈ కేసు ఇంకా సజీవంగా ఉందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పట్టుదలగా ఉందని, అవి దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తెస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పునర్విభజనలో రాష్ట్రానికి నష్టం జరగకుండా ప్రస్తుతమున్న స్థానాలను 50 శాతం పెంచితే మేలు జరుగుతుందని సూచించారు.

# పోలవరం అడవుల్లో పులి సంచారం

మొదటిపేజీ తరువాయి - ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలు, పశువుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పులి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల పోలవరం జిల్లాలోని చికిలింత పంచాయతీలో పులి దాడి చేసి 9 దూడలను చంపిన ఘటనపై పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పులి తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్‌లో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. దీనిపై సమీక్ష నిర్వహించిన ఆయన, పులి వల్ల మనుషులకు, పశువులకు ఎలాంటి హాని జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పులి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు డ్రోన్లు, ట్రాప్ కెమెరాల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పవన్ సూచించారు. 24 గంటల పాటు నిఘా కోసం ప్రత్యేక 'హనుమాన్' బృందాలను రంగంలోకి దించాలని, అవసరమైతే వాటి సంఖ్యను పెంచాలని అన్నారు. పులిని సురక్షితంగా బంధించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) స్థాయి అధికారి ఈ ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, పశువులను కోల్పోయిన రైతులకు తక్షణమే మధ్యంతర పరిహారం అందించినట్లు, పూర్తి నష్టపరిహారాన్ని త్వరలో చెల్లిస్తామని అధికారులు పవన్‌కు వివరించారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని కూడా ఆయన ఆదేశించారు.

# మోటార్లకు మీటర్లు... బీఆర్ఎస్ కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి - చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ, బీఆర్ఎస్‌కు సంచలన సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించినా, ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తాము మీటర్లు పెట్టకుండా ఉచిత విద్యుత్‌ను విజయవంతంగా కొనసాగిస్తే, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటుందా? అని నిలదీశారు. 'రైతు డిస్కం' ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, జవాబుదారీతనం పెంచడమే దీని లక్ష్యమని తెలిపారు. దేశంలోనే ఇలాంటి ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని, ఎలాంటి ప్రతిపాదన లేకుండానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని, వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జోస్యం చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా ప్రస్తావించిన సీఎం, మద్దతు ధర ప్రకటించిన కేంద్రమే వడ్లు కొనాలని, లేదంటే జూన్ 15 తర్వాత బీజేపీ నేతల ఇళ్ల ముందు వడ్ల కుప్పలు పోస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విద్యుత్, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి ఫిర్యాదు చేశామని, దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. తాను 2034 వరకు తెలంగాణ రాజకీయాల్లోనే ఉంటానని, 2029లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు

మొదటిపేజీ తరువాయి - మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు



మొదటిపేజీ తరువాయి - నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలాడుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు. ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమరావతిలో 114 సంస్థలకు భూముల కేటాయింపు

మొదటిపేజీ తరువాయి - శాఖ మంత్రి పి. నారాయణ కీలక వివరాలను వెల్లడించారు. రాజధానిలో భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. అమరావతిలో ఇప్పటివరకు మొత్తం 114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. అయితే, ఈ మొత్తం 114 సంస్థల్లో 3 సంస్థలు కొన్ని కారణాల వల్ల తమ కేటాయింపులను రద్దు చేసుకోగా.. మరో 3 సంస్థలకు గతంలో కేటాయించిన స్థలానికి బదులుగా వేరే చోట భూమిని కేటాయించినట్లు మంత్రి వివరించారు. అమరావతిలో స్టూడియోలు లేదా ఇతర సంస్థల స్థాపన కోసం తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రతిపాదనలు రాలేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అయితే, ముంబైకి చెందిన కొన్ని ప్రముఖ సినీ, వ్యాపార సంస్థలు అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు, భూముల కోసం ముందుకు వచ్చాయని తెలిపారు. రాజధానిలో భూములు కోరుతూ ముందుకు వచ్చే సంస్థల ఆర్థిక సామర్థ్యాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాతే కేటాయింపులు జరుగుతాయని మంత్రి చెప్పారు. అందుకోసం సదరు సంస్థల ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు, బ్యాలెన్స్ షీట్లను సమర్పించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. రాజధాని నిర్మాణ పనులకు ఎలాంటి డీజిల్ కొరత లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా భారీ నిర్మాణాలను వాయిదా వేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించినప్పటికీ.. అమరావతి రాష్ట్ర భవిష్యత్తు, రాజధాని కావడంతో పనులను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామని చెప్పారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు ఎంతో నమ్మకంతో తమ భూములను త్యాగం చేశారని, కానీ గత ఐదేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా పనులను నిలిపివేస్తే రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతారని, వారి ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని నారాయణ పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా రాజధాని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.



# మేనల్లుడిపై దాడి...

మొదటిపేజీ తరువాయి - పరగణాల జిల్లా సోనార్‌పూర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఆరోపించారు. శనివారం సాయంత్రం మమతా బెనర్జీ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "పాలకులు హంతకులుగా మారారు. బీజేపీ సిగ్గుపడాలి" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడికి సంబంధించిన వీడియోను కూడా ఆమె తన పోస్టులో పంచుకున్నారు. ఎన్నికల హింసలో ప్రాణాలు కోల్పోయిన సంజూ కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన అభిషేక్‌పై బీజేపీ మద్దతు ఉన్న దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది. ఈ దాడిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేతకు ఉద్దేశపూర్వకంగానే సరైన పోలీస్ భద్రత కల్పించలేదని, ఇది బీజేపీ ప్రతీకార రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించాలని, ఇలాంటి దాడులను నివారించాలని ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ ప్రతిపక్ష నేత అఖిలేష్ యాదవ్ కూడా ఈ ఘటనపై స్పందించారు. టీఎంసీ కీలక నేతపై జరిగిన ఈ దాడి, బెంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం ద్వేషపూరిత, హింసాత్మక రాజకీయాలు మాత్రమే చేయగలదని నిరూపించిందన్నారు. సున్నితమైన వాతావరణంలో పోలీసుల గైర్హాజరు వెనుక పెద్ద కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.

# దేశరక్షణ కోసం 'ధర్మ హింస' అవసరమే


మొదటిపేజీ తరువాయి - చేశారు. లక్నోలో నిర్వహించిన 'నౌసేన శౌర్య వాటిక' ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ... అహింస మానవాళికి పరమ ధర్మమే అయినప్పటికీ, దేశానికి లేదా సమాజానికి ఎవరైనా ముప్పుగా మారినప్పుడు కేవలం అహింసతోనే సమస్యలు పరిష్కారం కావని స్పష్టం చేశారు. దేశాన్ని, ధర్మాన్ని కాపాడే క్రమంలో అవసరమైతే బలప్రయోగం లేదా 'ధర్మ హింస' చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. బలహీనులను ప్రపంచం ఎప్పుడూ గౌరవించదని, భద్రతాపరంగా శక్తివంతమైన దేశాలతోనే ఇతర దేశాలు స్నేహాన్ని కోరుకుంటాయని యోగి పేర్కొన్నారు. శాంతిభద్రతలు సజావుగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతూ.. 2017కు ముందు యూపీలో మాఫియా ఆధిపత్యం, నేరాలు ఎక్కువగా ఉండేవని, బీజేపీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా మెరుగయ్యాయని గుర్తుచేశారు. దేశ సరిహద్దుల్లో అహర్నిశలు శ్రమిస్తూ భారతదేశాన్ని కాపాడుతున్న సైనికుల త్యాగాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సీఎం యోగి ఆదిత్యనాథ్ పిలుపునిచ్చారు.

# రాజస్థాన్‌లో భారీ ఇసుక తుపాను... పట్టపగలే చీకట్లు!



మొదటిపేజీ తరువాయి - కనిపించగా, బికనీర్, శ్రీ గంగానగర్ జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది. సుమారు 30 నిమిషాల పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ తుపాను బీభత్సం సృష్టించింది. ఈ గాలులకు ఇసుక భారీగా కొట్టుకొచ్చి రోడ్లు, నివాస ప్రాంతాలను కప్పేసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రహదారులపై కొన్ని అడుగుల మేర ఇసుక పేరుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తుపాను సమయంలో దారి కనిపించక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ప్రస్తుతం కొనసాగుతున్న పశ్చిమ అలజడుల ప్రభావం వల్లే ఈ ప్రాంతంలో తరచూ ఉరుములు, వర్షాలతో కూడిన ఇసుక తుపానులు ఏర్పడుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుల వల్ల తీవ్రమైన ఎండల నుంచి కొంత ఉపశమనం లభించినప్పటికీ, రవాణా, విద్యుత్ సరఫరా వ్యవస్థలకు అంతరాయం కలుగుతోంది. శ్రీ గంగానగర్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటడం అక్కడి తీవ్ర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం గానీ, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం గానీ జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లోనూ బికనీర్, షెఖావతి ప్రాంతాల్లో ఇలాంటి వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

# ఇరాన్ యుద్ధం తెరపైకి యూఏఈ రహస్య దాడులు?




మొదటిపేజీ తరువాయి - యుద్ధంలో భాగంగా గల్ఫ్ దేశాల్లోని భూభాగాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి చేసిన విషయం తెలిసిందే. తమ దేశంపై దాడిని తీవ్రంగా పరిగణించిన యూఏఈ ఈ దాడులు చేసినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది.

**ఇంధన వనరులపై**

అమెరికా, ఇజ్రాయెల్ ఇచ్చిన నిఘా సమాచారంతో యూఏఈ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధిలోని దీవులు, ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లపై బాంబుల వర్షం కురిపించినట్లు నివేదికలు చెబుతున్నాయి. గ్యాస్ మౌలిక వసతులపై ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగానే యూఏఈ ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం.

**యూఏఈపైకే ఎక్కువ క్షిపణులు**

అమెరికా, ఇజ్రాయెల్‌కు సహకరిస్తోందనే కోపంతో యూఏఈని ఇరాన్ తీవ్రంగా టార్గెట్ చేసినట్లు నివేదిక పేర్కొంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఏకంగా 2,800కు పైగా క్షిపణులు, డ్రోన్లను ఎమిరేట్స్‌పైకి ఇరాన్ ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ కంటే కూడా యూఏఈపైనే ఇరాన్ ఎక్కువ దాడులు చేసినట్లు పత్రిక కథనంలో రాసింది.

**సౌదీ అరేబియాతో విభేదాలు**

ఇరాన్ దాడులపై యూఏఈ కఠిన వైఖరి అవలంబించినట్లు సమాచారం. గల్ఫ్ దేశాలన్నీ కలిసి ఇరాన్‌పై ఉమ్మడి సైనిక చర్యకు దిగాలని ప్రతిపాదించగా సౌదీ అరేబియా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. దాడులు ఆపాలని యూఏఈపై ఒత్తిడి తేవాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సౌదీ కోరినట్లు సమాచారం.

**ఇజ్రాయెల్‌తో పెరిగిన రక్షణ బంధం?**

యుద్ధ సమయంలో యూఏఈ, ఇజ్రాయెల్ మధ్య రక్షణ సహకారం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇరాన్ క్షిపణుల నుంచి రక్షణ కోసం ఇజ్రాయెల్ తన 'ఐరన్ డోమ్' వ్యవస్థలను యూఏఈకి పంపినట్లు సమాచారం. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, నిఘా సంస్థల అధిపతులు రహస్యంగా యూఏఈలో పర్యటించి వ్యూహాలు రచించినట్లు కథనాలు వస్తున్నాయి.

# ట్రంప్‌కు మెడికల్ టెస్టులు రిపోర్టులో ఏం వచ్చిందంటే..!

మొదటిపేజీ తరువాయి - మెడికల్ సెంటర్‌లో ట్రంప్‌కు వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ సీన్ బార్బబెల్లా ఈ నివేదికను నిన్న విడుదల చేశారు. పరీక్షల అనంతరం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో స్పందిస్తూ, ప్రతి ఆరు నెలలకు జరిగే తన సాధారణ వైద్య పరీక్షలు పూర్తయ్యాయని, అన్నీ పర్ఫెక్ట్‌గా ఉన్నాయని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమగ్ర వైద్య పరీక్షల్లో భాగంగా 22 మంది నిపుణులు సీటీ స్కాన్, క్యాన్సర్ స్క్రీనింగ్‌లతో పాటు ఇతర పలు పరీక్షలు నిర్వహించినట్లు నివేదికలో పేర్కొన్నారు.

**నివేదికలోని ముఖ్యాంశాలు**

నివేదిక ప్రకారం ట్రంప్ బరువు 108 కిలోగ్రాములుగా (238 పౌండ్లు) నమోదైంది. గత ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన పరీక్షలతో పోలిస్తే ఇది 6 కిలోలు ఎక్కువ. ఆయన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 29.7గా ఉంది. వైద్యుల ప్రకారం బీఎంఐ 30 దాటితే ఊబకాయంగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో ఆయన ఆహారం, శారీరక శ్రమ, బరువు తగ్గడంపై వైద్యులు కొన్ని సూచనలు చేశారు. అదే సమయంలో ఆయన మేధో, శారీరక పనితీరు అద్భుతంగా ఉందని నివేదిక స్పష్టం చేసింది. మేధోపరమైన సామర్థ్యాన్ని అంచనా వేసే మాంట్రియల్ కాగ్నిటివ్ అసెస్‌మెంట్‌లో ట్రంప్ 30కి 30 మార్కులు సాధించారు. 2018, 2025లో నిర్వహించిన పరీక్షల్లోనూ ఆయన ఇదే స్కోరు సాధించడం గమనార్హం. మందుల వాడకం వల్ల ఆయన కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా మెరుగుపడ్డాయి. 2018లో 223గా ఉన్న టోటల్ కొలెస్ట్రాల్, ఇప్పుడు 143కి తగ్గింది. ఆయన చేతులపై ఉన్న గాయాలను తరచుగా కరచాలనం చేయడం వల్ల కలిగే సాధారణ సమస్యగా వైద్యులు పేర్కొన్నారు. కాళ్లలో స్వల్ప వాపు ఉన్నప్పటికీ, గతేడాది కంటే పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు.

**నివేదికకు రాజకీయ ప్రాధాన్యం**

వచ్చే నెలలో 80వ పడిలోకి అడుగుపెట్టనున్న ట్రంప్, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో త్వరలో జరగనున్న మధ్యంతర ఎన్నికలకు ముందు ఆయన ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను చాటిచెప్పే ప్రయత్నంలో భాగంగా ఈ నివేదికకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. ఆయనకు ముందు అధ్యక్షుడిగా ఉన్న డెమొక్రాట్ నేత జో బైడెన్, వయసుపై ఆందోళనల నేపథ్యంలో 2024 అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన శారీరక, మానసిక సామర్థ్యంపై ఎలాంటి సందేహాలకు తావులేదని చాటిచెప్పేందుకు ఈ నివేదిక దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# వైట్ హౌస్‌లో రెండు గంటలపాటు భేటీ.. సంతకం చేయకుండానే బయటకొచ్చిన ట్రంప్

**అమెరికా ప్రయోజనాలే ముఖ్యమన్న వైట్ హౌస్**

**టెహ్రాన్‌పై విధించే ఆంక్షలు, నిబంధనలపై ట్రంప్ సంతృప్తి చెందాలని వెల్లడి**

**అవసరమైతే మళ్లీ యుద్ధం ప్రారంభించే సత్తా ఉందన్న పీట్ హెగ్సెత్**

అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. అమెరికాతో ఒప్పందం ఖరారు కాలేదని ఇరాన్ కూడా ప్రకటించింది. అయితే, ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం వైట్‌హౌస్‌లో రెండు గంటలపాటు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. అయితే, ఈ భేటీలో ఎలాంటి తుది నిర్ణయం తీసుకోకుండానే బయటకు వచ్చారు. ఇరాన్‌తో ఘర్షణ ముగించే ఒప్పందంపై ట్రంప్ సంతకం చేయలేదు. ఒప్పందం దాదాపు ఖరారైనప్పటికీ, స్తంభింపజేసిన ఇరాన్ నిధుల విడుదల వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ సమావేశం అనంతరం వైట్‌హౌస్ ఒక ప్రకటన విడుదల చేసింది. "అమెరికా ప్రయోజనాలకు అనుకూలంగా, అధ్యక్షుడు నిర్దేశించిన షరతులకు లోబడి మాత్రమే ఒప్పందం జరుగుతుంది. ఇరాన్‌ను అణ్వాయుధం కలిగి ఉండేందుకు ఎప్పటికీ అనుమతించబోం" అని స్పష్టం చేసింది. టెహ్రాన్‌పై విధించే ఆంక్షలు, నిబంధనలపై ట్రంప్ సంతృప్తి చెందాలని అన్నారు. ఆ తర్వాతే ట్రంప్ డీల్‌పై సంతకం చేస్తారని చెప్పారు. సమావేశానికి ముందు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ అమర్చిన మైన్‌లను తొలగించాలని, అందుకు బదులుగా అమెరికా నావికాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేస్తుందని పేర్కొన్నారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను ధ్వంసం చేయాలని, తదుపరి నోటీసు వచ్చేవరకు ఎలాంటి నిధుల మార్పిడి జరగదని ఆయన తేల్చిచెప్పారు. స్తంభింపజేసిన 12 బిలియన్ డాలర్ల నిధులను విడుదల చేయాలన్న ఇరాన్ డిమాండ్‌ను ఆయన పరోక్షంగా తోసిపుచ్చారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఇరాన్‌తో యుద్ధం తిరిగి ప్రారంభించే సత్తా అమెరికాకు ఉందని అన్నారు. తమ వద్ద అవసరమైన ఆయుధ నిల్వలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమాసియాలో తమ దళాలు అప్రమత్తంగా ఉన్నాయని అమెరికా సెంట్రల్ కమాండ్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది.

